

ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
ఉమ్మడి కరీంనగర్ జిల్లా
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి
సోమవారం సెప్టెంబర్ 28,2026

## అక్షరాస్యత పరీక్ష రాసిన సర్పంచ్



ధర్మారం: సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంతో 'అమ్మకు అక్షరమాల' పేరిట చేపట్టిన అక్షరాస్యత పరీక్షకు అపూర్వ స్పందన లభించింది. ధర్మారం మండలంలో నాలుగు నెలల క్రితం నిర్వహించిన మొదటి విడత పరీక్షలో 5,608 మందికి గాను 3,099 మంది అక్షరాస్యత పరీక్ష రాశారు. ఆదివారం నిర్వహించిన రెండో విడతలో మిగతా 2670 మంది పరీక్షకు హాజరయ్యారు. గ్రామ సంఘాలు, ప్రభుత్వ పాఠశాలలో ఈ పరీక్ష జరిగింది. ధర్మారం గ్రామ సంఘంలో జరిగిన పరీక్షకు సర్పంచి దాగేటి రాజేశ్వరి హాజరయ్యారు. గ్రామ మహిళతో కలిసి ఆమె పరీక్ష రాశారు. చిన్నప్పుడు చదువుకోలేదని.. ఈ కార్యక్రమం ద్వారా అక్షరాలు నేర్చుకునే అవకాశం దక్కిందని సర్పంచ్ సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి త్వరలోనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని ఇన్‌ఛార్జి ఏపీఎం స్వామి తెలిపారు. సెర్ప్ సీసీలు, మండల గ్రామ సంఘాల ప్రతినిధులు, వీవోఏలు పరీక్షను పర్యవేక్షించారు.

# పోలీసులు బట్టలూడదీసి కొట్టారని కాంగ్రెస్ నేత ఆవేదన - పరిగిలో

**తెలంగాణ స్టేట్ బ్యూరో, వికారాబాద్, సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర):**

వికారాబాద్ జిల్లా పరిగిలో పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తనను పోలీసులు బట్టలూడదీసి విచక్షణారహితంగా కొట్టారని కాంగ్రెస్ నేత బుర్కని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.



### అసలేం జరిగింది?

పరిగిలో వినాయక నిమజ్జనం సమయంలో పీఏసీఎస్ చైర్మన్ పార్థసారథికి, కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్కని బాలకృష్ణకు మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత బాలకృష్ణ పార్థసారథికి క్షమాపణలు కూడా చెప్పారు.అయినప్పటికీ పోలీసులు తనను బలవంతంగా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి బట్టలు విప్పి చిత్రహింసలకు గురిచేశారని బాలకృష్ణ ఆరోపిస్తున్నారు.

### 26 ఏళ్ల సేవకు ఇదేనా గౌరవం?

"26 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నా. నాకిచ్చే గౌరవం ఇదేనా? ఎవరి మద్దతుతో పోలీసులు నాపై ఇంత దారుణంగా దాడి చేశారో తేల్చాలి" అంటూ బాలకృష్ణ కన్నీరు పెట్టుకున్నారు.సొంత పార్టీ నేతకే ఇలాంటి పరిస్థితి ఎదురవ్వడంపై పరిగిలో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసుల తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఒంటరి మహిళను కత్తితో బెదిరించి మంగళ సూత్రం పుస్తెలతాడు అపహరణ

జహీరాబాద్ టౌన్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 27.

ఆభరణాలు అపహరణ

ఆటోలో ఎక్కించుకుని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి కత్తితో బెదిరింపు




2లో..

# కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి దశదినకర్మలో పాల్గొన్న కేటీఆర్ - తిరుగు ప్రయాణంలో పంట పొలాల పరిశీలన

### ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కావాలనే కాంగ్రెస్ తెచ్చిన కరువు! నీళ్లుండి కూడా ఎత్తిపోకుండా రైతులను గోస పెడుతున్న రేవంత్ సర్కార్ - కేటీఆర్ సంచలన ఆరోపణ

తెలంగాణ స్టేట్ బ్యూరో, కొల్లాపూర్, సెప్టెంబర్ 26 (విజన్ ఆంధ్ర):

ఉమ్మడి పాలమూరు జిల్లా గడ్డపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పర్యటన రాజకీయంగా, రైతాంగ పరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి బీరం ప్రతాప్ రెడ్డి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో ఆదివారం స్వగ్రామంలో జరిగిన ఆయన దశదినకర్మ కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు.
కుటుంబ సభ్యులను పరామర్శించిన కేటీఆర్, ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. బీరం హర్షవర్ధన్ రెడ్డిని



ఓదార్చి, ఈ కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ ముఖ్య నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### తిరుగు ప్రయాణంలో చలించిన కేటీఆర్ - కాన్వాయ్ ఆపి పొలాల్లోకి..

దశదినకర్మ అనంతరం హైదరాబాద్ కు తిరిగి వస్తున్న క్రమంలో కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని దేశిటిక్యాల గ్రామ శివారులో పంట పొలాల పరిస్థితిని చూసి కేటీఆర్ చలించిపోయారు. పచ్చగా ఉండాల్సిన వరి పొలాలు ఎండిపోయి, నెర్రెలు బారి బీడు భూములుగా మారడాన్ని గమనించి వెంటనే తన కాన్వాయ్ ను ఆపారు. కారు దిగి నేరుగా పొలాల్లోకి వెళ్లారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి వారి గోడును విన్నారు.రైతులు తమ ఆవేదనను కేటీఆర్ ముందు వెళ్లబోసుకున్నారు. "అయ్యా, కాలువలో నీళ్లు రావడం లేదు, బోర్లలో నీళ్లు లేవు, వరి పూర్తిగా ఎండిపోయింది. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అని కన్నీరు పెట్టుకున్నారు.

### కేటీఆర్ ఫైర్ - ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువే!

అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కావాలనే కాంగ్రెస్ తెచ్చిన కరువు! ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ వైఫల్యం. జూరాలలో, శ్రీశైలంలో, నాగార్జున సాగర్ లో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. నీటి నిల్వలు 90 శాతానికి పైగా ఉన్నాయి. కానీ ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయడం లేదు, లిఫ్టులు ఎత్తడం లేదు. పేజి 2లో

## గణపయ్య ఊరేగింపుకు అడ్డంకులెందుకు...?

**రేగోడులో గణేష్ ఉత్సవాల నిర్వహణపై స్థానికుల ఆవేదన**

**మెదక్ /రేగోడు సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర ):**



ఎంతో భక్తి,శ్రద్ధలతో,పార్టీలకతీతంగా నిర్వహించాల్సిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో రేగోడులో చోటుచేసుకున్న పరిణామాలు మండలంలో చాలా చర్చనీయాంశంగా మారాయి. పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సిన సమయంలో గణేష్ ఊరేగింపుకు కొందరి వల్ల అడ్డంకులు ఏర్పడటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే రేగోడులోని బసవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని గ్రామ పుర విధుల గుండా ఊరేగింపుగా తరలించేందుకు సిద్ధమవుతున్న సమయంలో రేగోడు బజరంగ్ దల్ గణేష్ మండపం నిర్వాహకులకు మద్దతుగా ఉన్న కొందరు తమ గణేష్ వాహనాన్ని పేజి 2లో

# కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి దశదినకర్మలో పాల్గొన్న కేటీఆర్ - తిరుగు ప్రయాణంలో పంట పొలాల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి..)

కాల్వలకు నీళ్లు వదలడం లేదు. కావాలనే పాలమూరు రైతులను గోస పెడుతోంది" అని ఆరోపించారు."పదేళ్ల పాటు కేసీఆర్ పాలమూరు – రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు లిఫ్టుల ద్వారా పాలమూరును సస్యశ్యామలం చేశారు. కరువు అనే మాటే లేకుండా చేశారు. కానీ ఈ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాలమూరు ఎడారిగా మారింది. రైతుబంధు లేదు, రుణమాఫీ అయ్యింది లేదు, కనీసం పంటకు నీళ్లు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది" అని మండిపడ్డారు.

### ప్రభుత్వానికి బీఆర్ఎస్ డిమాండ్:

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎండిపోయిన ప్రతి ఎకరాను వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే



చేయించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, వెంటనే అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మోటార్లు ఆన్ చేసి కాల్వల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించి మిగిలిన పంటలను కాపాడాలని, రైతులను ఆదుకోవడంలో విఫలమైన వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే పాలమూరులో పర్యటించాలని బీఆర్ఎస్ తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని, అవసరమైతే రైతుల కోసం పోరాటం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

### ఇది ఎల్‌నినో తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు.

తెలంగాణ ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నా పట్టించుకోకుండా.. ఆంధ్రాకు నీటిని వదిలి మన పంటలను ఎండబెడుతున్న రేవంత్ ప్రభుత్వం! అని అన్నారు.రైతులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో మా పోరాటం ఆగదు అంటూ రైతులతో కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించారు..

# ఒంటరి మహిళను కత్తితో బెదిరించి మంగళ సూత్రం పుస్తెలతాడు అపహరణ

(మొదటి పేజీ తరువాయి..)

జహీరాబాద్: ఒంటరిగా వెళ్తున్న మహిళను మాటల్లో పెట్టి ఆటోలో ఎక్కించుకుని, అనంతరం మరో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి కత్తితో బెదిరించి బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన జహీరాబాద్ పట్టణంలో కలకలం రేపింది.బాధితురాలు స్వరూప తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ రాంనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా హోతి కేలోని తన మేనమామ ఇంటి వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, కొందరు వ్యక్తులు ఆమెను మాటల్లో పెట్టారు. అటువైపు ఆటో వెళ్తుందని చెప్పి ఆమెను ఆటోలో ఎక్కించుకున్నట్లు తెలిపారు.కొంతదూరం వెళ్లిన అనంతరం మరో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై అక్కడికి వచ్చి, మహిళను బెదిరిస్తూ జనసంచారం లేని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లినట్లు సమాచారం. అనంతరం కత్తితో బెదిరించి ఆమె మెడలోని మంగళసూత్రంతో పాటు ఒక చెవి బుట్టను బలవంతంగా లాక్కెళ్లినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. మొత్తం సుమారు రెండున్నర తులాల బంగారం అపహరణకు గురైనట్లు తెలిపారు.ఈ ఘటనపై బాధితురాలు స్వరూప జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న సీఐ, ఎస్ఐ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఒంటరిగా ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

# నీటి వసతి లేక నాలుగు రోజులుగా స్నానం చేయలేదు

**--విద్యార్థుల మాటలకు చెల్లించిన ఎంపీ రఘు నందన్ రావు**

**--319 మందికి 12 మరుగుదొడ్లు మాత్రమే**

**--మీ పిల్లలకైతే ఇలాగే చదువుతారా**

**--30 మంది దొడ్లకు ఎంపీ నిధులు**

**సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 26:-**

నాలుగు రోజులుగా నీళ్లు లేవు.. స్నానం చేయకుండా ఉండిపోయాం అని బాలికలు బాధలను ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లగా కొన్ని గంటల్లోనే అదే పాఠశాల ప్రాంగణంలో బోర్ వేయించారు నీళ్లు పరవాళ్ళు తొక్కడంతో విద్యార్థులు



సంతోషపెత్తభ్యసన సంఘటన ఆదివారం మెదక్ కస్తూరిబా పాఠశాల లో జరిగింది. మెదక్ ఎంపీ రఘునందన్ రావు కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు పై నెల కొన్న సమస్యలు తెలవడంతో అప్పటికప్పుడే సమస్యల పరిష్కారాలు చర్యలు చేపట్టాడు. ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలకు ఈ విధంగా చదువు చెప్తారా అని ఉపాధ్యాయుల ఆమె వ్యక్తం చేశారు రెండు నెలల నుండి తెలుగు ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థుల పాఠాలు ఏ విధంగా చెబుతున్నారని ప్రశ్నించారు జిల్లాలో ఎక్కడైనా విద్యార్థుల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని



ఎంపీ అన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ మెడికల్ లీవ్ పై ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ మెడికల్ టీవీలో ఉన్నట్లు తెలుసుకున్న ఎంపీ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు మెడికల్ లీవ్కు సమర్పించిన ధృవపత్రం పైన అనుమానం వ్యక్తం చేస్తూ అది నకిలీదని ఎంపీ ఆరోపించారు దీనిపై సంబంధిత అధికారులు చాలా జరిపి వాస్తవాలు తేల్చాలని కోరారు. అప్పటికప్పుడే సమస్యలను పరిష్కరించిన ఎంపి రఘునందన్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# గణపయ్య ఊరేగింపుకు అడ్డంకులెందుకు...?

(మొదటి పేజీ తరువాయి..)

బసవ యూత్ గణేష్ వాహనానికి ముందుగా నిలిపి అడ్డుకున్నారని బసవ యూత్ నిర్వాహకులు రాచోటి సుభాష్ ఆరోపిస్తున్నారు.దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.అయితే బసవ యూత్ యువకులు సంయమనం పాటిస్తూ ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ఓపికతో వ్యవహరించారని పేర్కొన్నారు. మరోవైపు గణేష్ నిమజ్జన వాహనం ముందు కొందరు నాయకులు కుర్చీ వేసుకుని కూర్చోవడంతో బసవ యూత్ గణేష్ వాహనం ముందుకు వెళ్లలేకపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.అందరూ మొదటగా పూజ చేసే వినాయకుడి శోభాయాత్రను అడ్డుకున్న ఘనత వారికే దక్కిందని తెలిపారు.హిందుత్వాన్ని కాపాడేందుకు దేశవ్యాప్తంగా బజరంగ్ దల్ సంస్థ ఎంతో కృషి చేస్తున్నారు కానీ...రేగోడులో మాత్రం మానవాళి అందరూ సమానులే అన్నటువంటి బసవేశ్వరుడి పేరుతో ఉన్న బసవ యూత్ ఏర్పాటు చేసిన గణేష్ శోభయాత్రను అడ్డుకోవాడాన్ని ప్రజలందరూ గమనించారని తెలిపారు.వినాయక చవితి వంటి పండుగలు భక్తి, ఐక్యతకు ప్రతీకలని, వాటికి రాజకీయ రంగు పులమకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్వాహకులు,పెద్దలు సమన్వయంతో వ్యవహరించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

మంథని గ్రామీణం: కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహనీయులకు పెద్ద పీట వేస్తోందని, వారి జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం అన్నారు. పదేళ్లలో ఎంత దోచుకున్నావో ప్రజలందరూ గమనించి బుద్ధి చెప్పారన్నారు. ఇకనైనా వైఖరి మార్చుకోవాలన్నారు. సమావేశంలో మంథని



మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్,ఎ లక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్, మున్సిపల్ ఛైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడుదుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్, కండక్టర్‌లను ఇబ్బందులు పెడితే ఊరుకోం: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని గ్రామీణం: మహాలక్ష్మి పథకం పేరుతో డ్రైవర్, కండక్టర్‌లను ఇబ్బందులు పెడితే ఎట్టిపరిస్థితిల్లోనూ ఊరుకునేది లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం మంథని ఆర్టీసీ బస్టాండ్‌ను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సు ప్రయాణం ఫ్రీ అని చెప్పి బస్సులు కుదించారని ఎద్దేవా చేశారు. మంథని బస్ డిపోలో 390 మంది సిబ్బందికి గాను ప్రస్తుతం 150 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపారు. మంథని మహిళలు హైదరాబాద్‌కు ప్రయాణం చేయకుండా సిద్దిపేట వరకే బస్సులు నడుపుతున్నారని అన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పి, డబ్బులు తీసుకురావడం లేదని కండక్టర్ల పై ఒత్తిడి చేయడం కాంగ్రెస్ పార్టీకి చెల్లదని మండిపడ్డారు. మంథని ఎమ్మెల్యే వెంటనే కళ్లు తెరిచి మంథని బస్సు డిపోలో కొత్త బస్సులను తీసుకురావాలి, మంథని బస్ స్టాండ్‌ను ఆధునికీకరించాలని డిమాండ్ చేశారు.

# పట్టించుకుంటే పర్యాటక కేంద్రం









## గోదావరి తీరాన 900 ఎకరాల కుర్రు ప్రాంతం

## గతంలోనే పర్యాటక కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు

**మెట్‌పల్లి డివిజన్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**

గోదావరి నది మధ్యలో విశాలంగా విస్తరించి ఉన్న కుర్రు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతానికి కొత్త గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. చుట్టూ నీటి ప్రవాహం.. మధ్యలో సుమారు 900 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కుర్రు.. దట్టమైన చెట్లు.. ఆహ్లాదకరమైన వాతావరణం.. పక్షులు, ఇతర వన్యప్రాణుల సంచారం.. ఇలా ప్రకృతి అందాలతో ఈ ప్రాంతం సందర్శకులను ఆకట్టుకునేలా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని దిండి, దివిసీమ, పాపికొండల వంటి పర్యాటక ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి చేసే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### మూడు పాయలుగా గోదావరి ప్రవాహం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి, భర్తిపూర్ గ్రామాల సమీపంలో గోదావరి నదిపై సదర్ మాటు ప్రాజెక్టును నిర్మించారు. అక్కడి నుంచి మూడు పాయలుగా విడిపోయి ప్రవహిస్తోంది. దీంతో నది మధ్యలో విశాలమైన భూభాగం ఏర్పడింది. సుమారు 900 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతాన్ని స్థానికంగా లి'పులికుర్రు'లిగా పిలుస్తారు. కుర్రుకు అవతలి వైపు నిర్మల్ జిల్లా ప్రాంతం ఉంటుంది. ప్రకృతి అందాలతో అలరారే ఈ ప్రాంతాన్ని వేసవి సెలవుల్లో సందర్శించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారు. గతంలో ఇక్కడ సినిమా షూటింగులు కూడా జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

### వరదల సమయంలోనూ కీలక పాత్ర

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి పరిమితికి మించి నీరు చేరినప్పుడు గోదావరిలోకి నీటిని విడుదల చేస్తారు. ఆ సమయంలో గోదావరి మూడు పాయలుగా ప్రవహించడం వల్ల నీటి ప్రవాహం విస్తరించి, సమీప గ్రామాలు, వ్యవసాయ భూములకు వరద ముప్పును కొంత మేర తగ్గించడంలో ఈ ప్రాంతం సహాయ పడుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

### గతంలోనే పర్యాటక ప్రతిపాదనలు

తెలంగాణలో పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గతంలో ప్రభుత్వం చర్యలు చేపట్టిన సమయంలో అప్పటి జగిత్యాల సబ్ కలెక్టర్ శ్రీకేశ్ లట్కర్ ఈ ప్రాంతాన్ని సందర్శించినట్లు స్థానికులు తెలిపారు. ప్రకృతి అందాలను పరిశీలించిన అనంతరం పులికుర్రును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అనుకూలంగా ఉంటుందని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు. తదనంతరం పర్యాటకశాఖ అధికారులు కూడా ఈ ప్రాంతాన్ని పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించినట్లు సమాచారం. రెవెన్యూ అధికారులు కూడా వేములకుర్తి కుర్రు ప్రాంతం మొదలుకొని నిర్మల్ జిల్లా పోన్కల్ ప్రాంతం మధ్య గోదావరి నదిలోని మూడు పాయల నడుమ సుమారు 900 ఎకరాల భూభాగం ఉన్నట్లు గుర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు.

### అతిథి గృహాలు.. హోటళ్లు.. పార్కులు

పులికుర్రును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే అతిథి గృహాలు, హోటళ్లు, అధునాతన పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునేలా జింకలు, వివిధ రకాల పక్షులు, ఇతర జంతువులకు ప్రత్యేక ప్రాంతాలను ఏర్పాటు చేయవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కుర్రు ప్రాంతానికి చేరుకునేందుకు బోటింగ్ సదుపాయం లేదా అవసరమైన చోట వంతెన ఏర్పాటు చేస్తే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన పర్యాటక ప్రదేశం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం పర్యాటక, రెవెన్యూ శాఖల గత ప్రతిపాదనలను మరోసారి పరిశీలించి, సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి నిధులు మంజూరు చేస్తే పులికుర్రును అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ప్రభుత్వం చొరవ చూపితే ఈ ప్రాంతం కొత్త పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే అవకాశం ఉందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### పర్యాటక కేంద్రం ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధి

### సంగం సాగర్, మాజీ సర్పంచ్, భర్తిపూర్:

తెలంగాణ ప్రుత్వం, పర్యాటకశాఖలు పులికుర్రు ప్రాంతంపై దృష్టి సారించి సుమారు 900 ఎకరాల కుర్రు ప్రాంతంలో పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుంది. ఉన్నతాధికారులు మరోసారి ప్రాంతాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించి పర్యాటక కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.

టూరిజం శాఖ అధికారులు పరిశీలించాలి

రాగుల గణేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యామాపూర్:

తెలంగాణ పర్యాటకశాఖ ఉన్నతాధికారులు పులికుర్రు ప్రాంతాన్ని సందర్శించాలి. గతంలో జగిత్యాల సబ్‌కలెక్టర్ శ్రీకేశ్ లట్కర్ అందజేసిన నివేదికను మరోసారి పరిశీలించి, కుర్రు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం చొరవ తీసుకుంటే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చందనంతోపాటు పలువురికి జీవనోపాధి కల్పించినట్లు అవుతుంది.

# నిరక్షరాస్యత రూపుమాపేందుకే పరీక్షలు.

**కమాన్ పూర్ సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర )**

నిరక్షరాస్యతను రూపుమాపేందుకే రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల మహిళలకు ఉల్లాస్ పరీక్షలు ఆదివారం నిర్వహించడం జరిగిందని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఏ పి ఎం పద్మ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ మండలంలోని గుండారం జూలపల్లి పేరాపల్లి రొంపి కుంట పెంచికలపేట నాగారం సిద్ధి పల్లె గొల్లపల్లి కమాన్ పూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా సంఘాల సంఘాల మహిళలకు ఉల్లాస్ పరీక్షలను నిర్వహించారు. మొత్తం 2074 మంది మహిళలు ఈ పరీక్షల్లో హాజరయ్యారు. 23 గ్రామ సంఘాలు



9 గ్రామపంచాయతీలో 2024 మంది పరీక్షలు రాయడం జరిగింది. ఈ ఐదవ తరగతిలో ఉత్తీర్ణులు అయితే వీరు భవిష్యత్తులో ఓపెన్ పరీక్ష రాసేందుకు ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించింది. అలాగే మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్యలో రాణించి ఉద్యోగాలు చేయాలని చైర్మన్ కోరారు. ఆయా గ్రామాల సర్పంచులు



రంగు సత్యనారాయణ గౌడ్, జంగిలిపోచాలు, పోల్ దాసరి వనిత- సాయికుమార్, పల్లె మాధవి- నారాయణ ,బొంగొని సదయ్య గౌడ్, పొన్నగంటి కుమార్, బంగారు కళ్యాణి , షీలారపు మల్లయ్య-గుమ్మడి శ్రీనివాస్ తో పాటు ఐకెపి సిబ్బంది సీసీ బిక్షపతి ,మల్లయ్య, తోపాటు గ్రామైక్య సంఘాల సభ్యులు ,పాల్గొన్నారు.

# వయస్సుతో సంబంధం లేకుండా...విద్యతోనే వెలుగు...

**ఉల్లాస్ పరీక్షపై అవగాహన కార్యక్రమం**

**సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**రామగిరి సెప్టెంబర్ 27(విజన్ ఆంధ్ర )**



ఉల్లాస్ అనేది కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకమని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. 15 ఏళ్లు పైబడిన వారు తమకు నచ్చిన విషయాలలో చదువు కొనసాగించడానికి, విభిన్న రంగాలలో నైపుణ్యాలను పెంపొందించకోవడానికి అవకాశం కల్పిస్తుంది. వయసు కాదు.. చదువు ముఖ్యమన్నారు. ఉల్లాస్ ద్వారా లభించే ప్రయోజనాలు చేకూరుతాయి. విద్యా అభ్యాసానికి రెండో అవకాశం. వృత్త నైపుణ్యాల అభివృద్ధి,ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కలిపిస్తారు. సామాజక, ఆర్థిక అభివృద్ధి,స్వయం సమృద్ధి సాధన జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిఏ కలికోట అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో వేములవాడ విద్యార్థిని కైర అనుపమకు అరుదైన గుర్తింపు

**ప్రధాని నరేంద్ర మోదీకి సెమీకండక్టర్ చిప్‌ను ప్రదర్శించిన అనుపమ**

**కిడ్స్ కాన్వెంట్ పాఠశాల పూర్వ విద్యార్థినికి దక్కిన అరుదైన అవకాశం**

**వేములవాడ రూరల్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర)**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన కైర అనుపమ జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు పొందారు. నిట్ వరంగల్‌లో పరిశోధకురాలిగా కొనసాగుతున్న ఆమె, ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2026 కార్యక్రమంలో నిట్ వరంగల్‌కు ప్రాతినిధ్యం వహించి, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సెమీకండక్టర్ చిప్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిప్ రూపకల్పనకు సంబంధించిన సాంకేతిక అంశాలను ప్రధానమంత్రికి వివరించారు.

# ఇంక్రిమెంట్ల మంజూరుతో పాటు ప్రొబేషన్ డిక్లేర్ చేయాలి

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని వినతి

**మెట్‌పల్లి డివిజన్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**
హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 16 ఆధారంగా వార్షిక ఇంక్రిమెంట్లను మంజూరు చేయడంతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను డిక్లేర్ చేయాలని కోరుతూ రెగ్యులరైజ్ అయిన మినిమం టైమ్ స్కేల్ (ఎంటీఎస్) ఉద్యోగులు ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌కు, కళాశాల విద్యాశాఖ (సీసీఈ) జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. బాల భాస్కర్‌కు శనివారం రాత్రి వినతిపత్రాలు సమర్పించారు. స్లెట్, సెట్, నెట్, పీహెచ్‌డీ వంటి అర్హతలు కలిగిన అభ్యర్థులను



ప్రభుత్వం 2023 మే నెలలో రెగ్యులర్ చేసిందని వారు తెలిపారు. అయితే రెగ్యులర్ అయిన కొందరు ఉద్యోగులకు ఇప్పటివరకు రెండో, మూడో వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు కాలేదని, అలాగే ప్రొబేషన్ పీరియడ్‌ను కూడా డిక్లేర్ చేయలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై సీసీఈ నుంచి స్పందన లేకపోవడంతో రెగ్యులర్ అయిన కొందరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను డిక్లేర్ చేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. హైకోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేసి తమకు రావాల్సిన వార్షిక ఇంక్రిమెంట్లను మంజూరు చేయడంతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను డిక్లేర్ చేయాలని కోరుతూ కమిషనర్‌తో పాటు సీసీఈ జేడీ ప్రొఫెసర్ బాల భాస్కర్‌కు వినతిపత్రాలు అందజేశారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు యాంటీసిడెంట్ల పరిశీలన, అసిస్టెంట్ ప్రొఫెసర్ల అర్హతలు, ఇతర సంబంధిత అంశాలను పరిశీలిస్తున్నామని జేడీ తెలిపారు. కళాశాల విద్యా కమిషనర్ అల్లంరాజు శ్రీదేవసేన ఐఏఎస్ ఆధ్వర్యంలో వార్షిక ఇంక్రిమెంట్లతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను డిక్లేర్ చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీసీటీఏ నాయకులు డాక్టర్ రమేష్, డాక్టర్ బ్రిజేష్, డాక్టర్ రాజు, డాక్టర్ కె. వేంకయ్య, డాక్టర్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## తెలంగాణ కోసం త్యాగం చేసిన మహనీయుడి ఆశయాలను కొనసాగిద్దాం: మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**
తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ పద్మశాలి సంఘం తాజా మాజీ అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం



సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, తెలంగాణ సాధనతో పాటు బహుజనుల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం పోరాడారని అన్నారు. మంత్రి పదవిని సైతం త్యాగం చేసి తన సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ పద్మశాలి సంఘం తాజా మాజీ అధ్యక్షులు ద్యావనపెల్లి రాజారాం మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం, పద్మశాలి సమాజ అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు, పట్టణ ప్రముఖులు, సంఘం సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేణుగోపాల్ ప్రత్యేక పూజలు

**మల్యాల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేణుగోపాల్, జిల్లా కోర్టు జడ్జి రత్న పద్మావతి ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తులకు మల్యాల ఎస్ఐ ఎస్. సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆలయ



సంప్రదాయం ప్రకారం అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ ఈవో అంజనా రెడ్డి న్యాయమూర్తులకు శేష వస్త్రం కప్పి ఘనంగా సత్కరించగా, ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి, మల్యాల ఎస్ఐ ఎస్. సందీప్, జిల్లా సబ్ కోర్టు అసిస్టెంట్ డి. నాగేశ్వర్ రావు, ఆలయ అధికారులు, అర్చకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సినీ హీరో వరుణ్ తేజ్

**మల్యాల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**
జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం సినీ హీరో వరుణ్ తేజ్ దర్శించుకున్నారు. ప్రస్తుతం హనుమాన్ దీక్షలో ఉన్న ఆయన, నిష్ఠతో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ప్రముఖ సినీ కమెడియన్ సత్య కూడా ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేదాశీర్వచనం



అందించగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజన రెడ్డి, మల్యాల ఎస్సై సందీప్, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సినీ తారల రాకతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. అభిమానులు వారిని చూసేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి కనబరిచారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

## జయంతి వేడుకల్లో నివాళులర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో):**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా కమలాకర్‌కు సన్మానం

**కథలాపూర్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**
జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కథలాపూర్ మండల కేంద్రంలోని కళాధార పాఠశాల ప్రిన్సిపాల్ కమలాకర్‌ను ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము చేతుల మీదుగా కమలాకర్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ.. ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను గుర్తించి



సన్మానించడం వారిలో మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ప్రోత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. తనను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి సన్మానించినందుకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, డీఈఓ రాము, ట్రస్మా ప్రతినిధులకు కమలాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కడుపునొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

**మల్యాల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**
గత కొంతకాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న రాచూటి అద్దాల చరణ్ (24) అనే యువకుడు ఆదివారం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏపీలోని నంద్యాల జిల్లా దొరపల్లికి చెందిన చరణ్ కుటుంబం నర్సింగాపూర్ శివారులో ఉంటూ బట్టల వ్యాపారం చేసుకుంటోంది.



?ఆదివారం ఉదయం వ్యాపారం కోసం కొండగట్టు వెళ్లిన చరణ్, తిరిగి రాకపోవడంతో వెతకగా బలవంతపూర్ శివాలయం సమీపంలోని వేపచెట్టుకు ఉరివేసుకొని కనిపించాడు. కడుపునొప్పి భరించలేకే చరణ్ బలవన్మరణానికి పాల్పడ్డాడని మృతుడి తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్. సందీప్ తెలిపారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**మహనీయుల ఆశయాలను కొనసాగించాలి : అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్జగిత్యాల,**

**సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో**

ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ

తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు,స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం పాలనలో వందేమాతరం పాడితే శిక్షించే రోజుల్లో బాధితుల తరుపున లాయర్ గా వాధించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యోధుడు



అని కొనియాడారు. బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటం చేసి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి సైతం స్వచ్ఛందంగా రాజీనామా చేసిన తెలంగాణ వాది.తన చివరి శ్వాస వరకు తెలంగాణ కోసమే



పోరాటం చేసిన ఉద్యమకారుడు అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడే మనం అయనకిచ్చే నిజమైన నివాళి అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బి.సి సంక్షేమ శాఖ అధికారి, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఆవిష్కరణ పోటీలో జెడ్పీహెచ్ఎస్ దమ్మన్నపేట విద్యార్థినుల ప్రతిభ

**అభినందించిన ఉపాధ్యాయులు**

**గంభీరావుపేట సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర)**

**గంభీరావుపేట మండలం, దమ్మన్నపేట:** జెడ్పీహెచ్ఎస్ దమ్మన్నపేటకు చెందిన 6వ తరగతి విద్యార్థినులు ఎల్. సంజన, బి. తేజస్విని రూపొందించిన " స్టూడెంట్ ఫ్రెండ్లీ స్మార్ట్ వాటర్ బాటిల్ ఆవిష్కరణ జివైసీ ఆవిష్కార అవార్డ్స్ 2026 పోటీలో ఫేజ్--2 ఆన్లైన్ డెమో రౌండ్‌కు ఎంపికైంది.దేశవ్యాప్తంగా దాదాపు 1,000 ఆవిష్కరణ ప్రాజెక్టులు పోటీలో పాల్గొనగా,



వాటిలో కేవలం 86 ప్రాజెక్టులు మాత్రమే ఫేజ్--2కు ఎంపికయ్యాయి. ఈ 86 ప్రాజెక్టుల్లో దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు సంజన, తేజస్వినిల ప్రాజెక్టు స్థానం సంపాదించడం విశేషం.ఫేజ్--2లో భాగంగా విద్యార్థినులు జూమ్ ద్వారా ఆన్లైన్ డెమో నిర్వహించి, తమ ఆవిష్కరణ ప్రత్యేకతలు, ఉపయోగాలు,పనిచేసే విధానాన్నిన్యాయనిర్ణేతలకు వివరించనున్నారు. విద్యార్థినులను, వారికి మార్గదర్శకత్వం అందించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు టి. సంపత్ కుమార్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు. గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి ఆవిష్కరణ వేదికపై తమ ప్రతిభను చాటుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# బీజేపీ యువ మోర్చా జగిత్యాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పందిరి నాగరాజు నియామకం

**మల్లాపూర్ సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):** బీజేపీ యువ మోర్చా బీజేవైఎం జగిత్యాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా పందిరి నాగరాజు ఆదివారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

పార్టీపై నమ్మకంతో, యువతను సంఘటితం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటానని అన్నారు. జిల్లా స్థాయిలో కీలక బాధ్యత అప్పగించడం పట్ల తనపై నమ్మకం ఉంచి బీజేపీ యువ మోర్చా జగిత్యాల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరించి, ప్రోత్సాహం



అందించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, జగిత్యాల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రరాచకొండ యాదగిరి బాబు, అలాగే బీజేపీ యువ మోర్చా జగిత్యాల్ జిల్లా అధ్యక్షులు ఇట్టేడి శేఖర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారువారి ప్రోత్సాహం, సహకారాన్ని ఎప్పటికీ మరువబోనని, తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాననిజగిత్యాల్ జిల్లాలో యువతను మరింత చైతన్యవంతం చేసి, యువత సమస్యలపై స్పందిస్తూ, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యతలను పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని ఆయన తెలిపారు.

# నేషనల్ అథ్లెట్ పోటీలకు ఎంపికైన ఆనంది.

**కమాన్ పూర్ సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర )**

కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది నేషనల్ జూనియర్స్ పోటీలకు ఎంపికైంది. ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి 12వ తెలంగాణ స్టేట్ పచ్చుటి జూనియర్స్ ఛాంపియన్షిప్ హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో 18 సంవత్సరాల విభాగంలో 400 మీటర్స్, మరియు 200 అండర్ మీటర్స్ లలో బంగారు పతకం ఆనంది సాధించింది. అక్టోబర్ 23 నుండి 27వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో జరిగే నేషనల్ స్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే ఆనంది ప్రస్తుతం



కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం విద్యనభ్యసిస్తోంది. ఆమె పాల్గొన్న ప్రతి పోటీలో బంగారు పతకం సాధించడం



ఖాయంగా జరుగుతోంది. బంగారు పతకం సాధించిన ఆనంది నీ రాష్ట్ర అథ్లెట్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి జై సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి సుబ్బారావులు అభినందించారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి..

**సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారం**

**గంభీరావుపేట సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర)**







గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అక్షర జ్యోతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, వయోజన విద్య ప్రాముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో వివో సభ్యులు పలోజీ వినీత ఎర్ర సవిత ఆశ వర్కర్లు లావణ్య స్వప్న మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్య తో వృద్ధురాలి మృతి

**కథలాపూర్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):** మండలం లోని గంభీర్పూర్ గ్రామానికి చెందిన మల్యాల రాజవ్వ (78) అనారోగ్య కారణాలతో మృతి చెందినట్లు ఎస్ఐ రవికిరణ్ తెలిపారు.



పోలీసుల వివరాల ప్రకారం.. రాజవ్వ కు సుమారు రెండు నెలల క్రితం ఎడమ కాలికి గాయం కావడంతో అప్పటి నుంచి నొప్పితో బాధపడుతున్నట్లు తెలిపారు. వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యల కారణంగా మనస్తాపానికి గురై ఇంట్లో మృతి చెందినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై కథలాపూర్ ఎస్ఐ రవికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

**కమాన్ పూర్ సెప్టెంబర్ 27.(విజన్ ఆంధ్ర )**



కమాన్ పూర్ మండల రొంపికుంట గ్రామ పంచాయతీ ఆవరణలో పద్మశాలి సేవాసంఘం గ్రామశాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జరిగాయని అధ్యక్షుడు కూచన మల్లయ్య మహర్షి తెలిపారు.స్వాతంత్ర సమరయోధుడు తొలి- మలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘణంగ నిర్వహించారని సంఘం అధ్యక్షుడు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా గుర్తించి జయంతి వర్ధంతి కార్య క్రమాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా బాపూజీ సేవలను పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్,ఉప సర్పంచ్ ముత్యం శ్యాం సుందర్ పద్మశాలి మండలం సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కుందారపు బాపు,మాజీ సర్పంచ్ కటుకం రవిందర్ , సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి , డైరెక్టర్ గుండేటి శ్రీ మూర్తి,మాజీ ఉప సర్పంచ్ గుమ్మడి సతీష్, గ్రామవార్డు సభ్యు లు కొండి అనిల్ పులిపాక మొండయ్య, నాయకులు తౌటబాల కృష్ణ ,మచ్చ రాజేశం, కుందారపు శ్రావన్ , శంకర్,నాగరాజు, పర్వతాలు,రాజయ్య మల్లయ్య ,రమేష్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

**మల్లాపూర్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):** మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజాం వ్యతిరేక పోరాటంలో తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమైనదని కొనియాడారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన తన పదవులను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు



ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శరత్ గౌడ్, మాట్ల సోమయ్య, ముద్దం సత్యనారాయణ, నూతిపెల్లి రాజం, పెద్దిరెడ్డి లక్ష్మణ్, పద్మశాలి జిల్లా నాయకులు సాంబరి శంకర్, మల్లాపూర్ పద్మశాలి గౌరవ అధ్యక్షులు సిరిపురం రవీందర్, సిరిపురం వసంత్, ధ్యావనపల్లి నర్సయ్య, మోర సతీష్, అంద్దె లక్ష్మీరాజాం, చిప్ప లక్ష్మణ్, చెప్ప భూమయ్య, సిరిపురం లక్ష్మీరాజం, సాంబార్ పశాంత్ పలువురు పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కథలాపూర్, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ,ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులను కార్యకకర్తలను పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆది శ్రీనివాస్ పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకున్న నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించి పెద్ద సంఖ్యలో ప్రజలను సభకు తరలించాలని సూచించారు. నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా జన సమీకరణ చేపట్టాలని కోరారు. జన సమీకరణపై మండల, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందన్నారు. ఇదే కార్యక్రమంలో అనంతరం 34 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 68 మంది లబ్ధిదారులకు రూ. 25.93 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే సుమారు రూ. 1,000 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. తాజాగా మరో రూ. 250 కోట్లకు సంబంధించిన నిధులు మంజూరయ్యాయని చెప్పారు. సిరిసిల్లలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ. 10 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్



మంజూరైనట్లు వివరించారు. కోనరావుపేటకు కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందన్నారు. వేములవవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 99.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రానున్న కాలంలో జిల్లాకు మరో రూ. 400--500 కోట్ల మేర అదనపు అభివృద్ధి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇవన్నీ ఇప్పటికే కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అదనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని ఆది శ్రీనివాస్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శిస్తూ, గతంలో అమలైన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 3వ తేదీ నుంచే బీఆర్ఎస్ పార్టీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన తీరును ప్రజలు గమనించారని అన్నారు. తాము ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని తెలిపారు. తాను నాలుగుసార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజాక్షేత్రాన్ని వీడలేదని, ప్రజల మధ్యే ఉంటూ చివరకు ఎమ్మెల్యేగా గెలిచానని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే పదవిని కేవలం హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించి పనిచేస్తున్నామని తెలిపారు. 2023 డిసెంబర్ 3న జరిగిన ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పాలనపై తమ నిర్ణయాన్ని వెల్లడించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, రాబోయే కాలంలోనూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పాలన కొనసాగిస్తామని తెలిపారు. సిరిసిల్లలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను జిల్లాలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వేదికగా ఉపయోగించుకోవాలని నాయకులు సూచించారు. జిల్లాకు అవసరమైన మరిన్ని నిధులు, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు. సీఎం సభ, ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత తీసుకుని పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నందయ్యా,మండల అధ్యక్షుడు కాయతి నాగరాజు, మాజీ మండలం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ,పులి హరి ప్రసాద్, ఎండీ అజీమ్,మండల కాంగ్రెస్ నాయకులు భైర దేవ్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ లోక నర్సారెడ్డి,సర్పంచ్ లు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మధ్యలో గల నీళ్ల మధ్యలోకి వెళ్లి 11 కెవి వైర్ ను సరిచేసిన విద్యుత్ అధికారులు

**గంభీరావుపేట సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర)**

గంభీరావుపెట సబ్ స్టేషన్ నుండి దమ్మన్నపేట వెళ్లే 11 కెవి లైను బ్రేక్ డౌన్ కావడం వల్లన టీజీఎన్ పీడీసీఎల్ విద్యుత్ సిబ్బంది ఆదివారం రోజున ఏఈ ఆనంద్ కుమార్ ఎల్ఐ ఎస్.అమరేందర్ గౌడ్ , సత్యం ఏ ఎల్ ఎం.రమణ చారి జేఎల్ఎం. నాగరాజు జేఎల్ఎం రాము లతో కలిసి లెవెన్ కె.వి విద్యుత్ వైర్లను చెరువు మధ్యలో గల స్తంభం వరకు తిప్పపై వెళ్లి ప్రాణాలను ప్రాణంగా పెట్టి నడిచెరువులో గల



క్రమం ఎక్కి 11 కేవీ వైర్లు సరి చేశారు. వారిని



గ్రామస్తులు అభినందించారు.

# హరిపురం గ్రామంలో అమ్మకు అక్షరమాల కార్యక్రమం

**అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్**

**ఓదెల సెప్టెంబర్ 27,(విజన్ ఆంధ్ర)**



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం హరిపురం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం "అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) సభ్యులకు పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరీక్ష నిర్వహణను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు విద్యపై ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు. మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు నూనె పద్మ,సంధ్య, వివో లు, స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## యువకవికి మహానంది జాతీయ పురస్కారం

**కొడిమ్యాల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర )**




కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన యువకవి, రచయిత వంగళ శ్రీకాంత్ మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారు. జాతీయ స్థాయిలో ఎంతో ఖ్యాతి గడించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ (రి.నెం. 500/1999), శ్రీ విరాట్ విశ్వకర్మ ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రోజున హనుమకొండ లో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవంలో సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు పొడిచెట్టి విష్ణువర్ధన్, నటి సుపూర్ ముఖర్జీ లు "మహానంది జాతీయ పురస్కారం" మెడల్ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కవిగా, రచయిత గా సాహితి మరియు సామాజిక రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి ఈ అత్యున్నతమైన అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు అవార్డు గ్రహీత శ్రీకాంత్ సంస్థ నిర్వాహకులకు మరియు సెలక్షన్ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ, రాష్ట్ర అధ్యక్షులతో పాటు టాలీవుడ్, బాలీవుడ్ నటి సుపూర్ ముఖర్జీ,ప్రముఖ హాస్య నటులు ఆర్ ఎస్ నందా,డా: పద్మావతి,వీ.ఎస్.ఎన్ కుమార్,కాసుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై భారీగా చేరికలు

**కవితక్కను ముఖ్యమంత్రిగా చూడడమే లక్ష్యం: సుమలత శర్మ,**

**గంభీరావుపేట, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర)**

కవితక్క సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు సంకెపెల్లి సుమలత శర్మ, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి మజీద్ అన్నారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నియోజకవర్గ యువజన నాయకుడు సయ్యద్ జావిద్, మండల అధ్యక్షులు కూర సురేష్ మరియు గ్రామ శాఖ నాయకుడు బందెల రాజు ఆధ్వర్యంలో పలువురు టీఆర్ఎస్‌లో చేరారు. వారికి సుమలత శర్మ, మజీద్ పార్టీ కండువాలు



కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితక్క ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న ఉద్యమాలకు ఆకర్షితులై రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛందంగా ప్రజలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కవితక్కను ముఖ్యమంత్రిగా చూడడమే తమ లక్ష్యమని చేరికల సందర్భంగా పలువురు పేర్కొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కూర సురేష్, సంకెపెల్లి సుధాకర్ శర్మ, మార్వాడి దేవరాజు, బైరి రాజేష్, కొర్రి రమేష్, సిద్ధూ, చరణ్, సతీష్, కదిరే రేణుక, ఆకారం పుష్పలత, ముత్తవ్వ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో వివాహిత అదృశ్యం: మల్యాల పోలీసుల కేసు నమోదు

**మల్యాల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**

మల్యాల మండల పరిధిలోని తాటిపల్లి అనుబంధ గ్రామమైన కొంపల్లికి చెందిన పత్రి సంగీత (సుమారు 28 సం.) అనే వివాహిత అదృశ్యమైనట్లు ఎస్సై ఎస్. సందీప్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లి గ్రామానికి చెందిన పత్రి రాజశేఖర్‌కు ఎనిమిదేళ్ల క్రితం సంగీతతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజశేఖర్ శనివారం ఉదయం వ్యక్తిగత



పని నిమిత్తం నిజామాబాద్ వెళ్లాడు. భార్యాపిల్లలకు తోడుగా ఉండాలని తన తల్లి లక్ష్మిని ఇంట్లో ఉంచి వెళ్లాడు. అదే రోజు రాత్రి 8:30 గంటల సమయంలో కుటుంబ సభ్యులంతా కలిసి భోజనం చేసి నిద్రపోయారు.కాగా, ఆదివారం తెల్లవారుజామున సుమారు 3:30 గంటల ప్రాంతంలో లక్ష్మి నిద్రలేచి చూడగా సంగీత ఇంట్లో కనిపించలేదు. వెంటనే ఈ విషయాన్ని కుమారుడు రాజశేఖర్‌కు ఫోన్ ద్వారా తెలియజేసింది. రాజశేఖర్ హుటాహుటిన గ్రామానికి చేరుకుని బంధువుల ఇళ్లలో, చుట్టుపక్కల గ్రామాల్లో ఎంత గాలించినా భార్య ఆచూకీ లభించలేదు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు మల్యాల పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సందీప్ పేర్కొన్నారు.

# పర్యాటక ప్రాంతాల రీల్స్‌కు మరో అవకాశం.. గడువు 30 వరకు

**వెంకటాపూర్ ఫారెస్ట్ పార్క్, గుడిచెరువు బండ్, నాంపల్లి గుట్టపై రీల్స్‌కు ఆహ్వానం**

**మొదటి బహుమతి రూ.15 వేలు.. మూడు ఉత్తమ రీల్స్‌కు రూ.30 వేల ప్రోత్సాహకాలు**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర బ్యూరో):**

జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉత్తమ రీల్స్, వ్యూస్ పోటీల గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ గరిమ



అగ్రవాల్ తెలిపారు.ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌లోని ఫారెస్ట్ అర్బన్ పార్క్, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడిచెరువు బండ్‌పై ఉన్న వీటీఏడీఏ పార్క్, నాంపల్లి గుట్ట ప్రాంతాలపై సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని సూచించారు.ఆయా ప్రాంతాల్లోని పచ్చదనం, అటవీ సంపద, పర్యాటక విశేషాలు, సందర్శకుల కోసం కల్పించిన మౌలిక సదుపాయాలను ఆకట్టుకునేలా రీల్స్‌లో చూపించాలని కలెక్టర్ కోరారు. తద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు మరింత ప్రచారం లభించడంతో పాటు సందర్శకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.పోటీలో అత్యుత్తమ రీల్స్‌కు మొదటి బహుమతి రూ.15 వేలు, రెండో బహుమతి రూ.10 వేలు, మూడో బహుమతి రూ.5 వేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.పోటీలో పాల్గొనే వారు రూపొందించిన రీల్స్‌కు సంబంధించిన లింక్‌ను 94402 39783 నంబర్‌కు ఈ నెల 30వ తేదీలోగా వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# ఫామ్ ఆయిల్ తోటను సందర్శించిన బి ఎస్ సి విద్యార్థినులు: అనంతపల్లి.



**బోయినిపల్లి సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**

ఈరోజు బోయినిపల్లి మండలం, లోని అనంతపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణా రైతు విజ్ఞానకేంద్రం, బాబు జగజీవనరామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్లా కు చెందిన అగ్రికల్చర్ బి ఎస్ సి ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులు సాయి చందన, శ్రీనివేదిత, కిరణ్ స్వాత్విక, వర్షిణి, నిరంజన అనువారు మోటివేటర్ గుడి శ్రీనివాస్ రెడ్డి తో, గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య -లక్ష్మణ్ తో కలిసి వంగపల్లి దామోదర్ రెడ్డి మరియు సుధాకర్ రెడ్డి గార్ల ఫామ్ ఆయిల్ తోటలను సందర్శించి దానికి సంబందించిన చెట్ల పెరుగుదల, క్రాప్ ఇల్డింగ్ గురించి అదేవిదంగా వాడుతున్న మందుల గురించి అడిగి తెలుసు కొని తగు సూచనలు చెప్పారు. అదే విదంగా ఈ గ్రామములోనే గట్టు మహేందర్ నాటు కోళ్ల ఫామ్ కూడా సందర్శించి అనేక విషయాలు అడిగి తెలుసు కొని కోళ్ల ఎదుగుదల మరియు లాభాలు, కోళ్లకు వ్యాధులు రాకుండా తీసుకోవలసిన చర్యల గురించి ఎ రకమైన కోడి పిల్లలను ఫామ్ హౌస్ లో పెంచినట్లయితే లాభాలు వస్తాయో వాటి గురించి వివరంగా యజమానికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

# తీగలగుట్టపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ

**అధ్యక్షుడిగా నేరువట్ల శ్రవణ్‌కుమార్.. ప్రధాన కార్యదర్శిగా సుంకే రామకృష్ణ**

**రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు యువత ముందుండాలి: క్యాదాసి ప్రభాకర్**

**కొత్తపల్లి సెప్టెంబరు 27, విజన్ ఆంధ్ర :**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ నగరంలోని తీగలగుట్టపల్లి 2వ డివిజన్ నూతన కమిటీని సభ్యులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా నేరువట్ల శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సుంకే రామకృష్ణను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా క్యాదాసి ప్రభాకర్ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్



ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడేందుకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అణగారిన, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. తీగలగుట్టపల్లి 2వ డివిజన్‌లో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని నూతన అధ్యక్షుడు నేరువట్ల శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంకే రామకృష్ణ తెలిపారు. డివిజన్‌లోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనందరావు, రాష్ట్ర కార్యదర్శి మీసాల సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య, నిరుకుల్లా అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మానాల నారాయణ, నగర అధ్యక్షుడు నక్క అన్వేష్, మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య, కవ్వంపల్లి రవి, కొత్తూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 200 మంది సంఘం సభ్యులు హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు...

# రామస్వామిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి...







**చందుర్తిలో రోడ్డుపై బైఠాయించి దళిత సంఘాల నిరసన...**

**పోలీసులకు వినతిపత్రం అందజేత..**

**చర్యలు తీసుకోకుంటే సీఎం సభను అడ్డుకుంటామని హెచ్చరిక...**

**చందుర్తి సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చందుర్తి మండలం నర్సింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రామస్వామి గతంలో ఒకవైపు అంబేడ్కర్ విగ్రహాన్ని తానే పెట్టించానని, శిలాఫలకంపై తన పేరుందని చెబుతూనే, మరోవైపు అంబేడ్కర్‌ను పండబెట్టి తొక్కుతానని, దళితులను చంపుతానంటూ తీవ్రస్థాయిలో కులాహంకార వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అధికార పార్టీ అండదండలు చూసుకొని దళితులకు ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. బాబాసాహెబ్ కల్పించిన రాజ్యాంగ హక్కుల ద్వారానే రామస్వామి ప్రజాప్రతినిధిగా గెలిచారని, ఇప్పుడు అదే మహనీయుడిని, రాజ్యాంగాన్ని అవమానించేలా మాట్లాడటం యావత్ సమాజాన్ని కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామస్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకొని 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు తక్షణమే స్పందించకపోతే ఈ నెల 30న సిరిసిల్లాకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను దళిత సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ డివిజన్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నిరాటి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బిక్షపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూర్ ప్రభాకర్, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు బత్తుల కమలాకర్, మాజీ బారు అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు డప్పుల అశోక్, దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు ప్రకాష్, బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, గుడిసె మనోజ్ కుమార్, కటుకూరు ప్రశాంత్, ఏసుకుమార్ మరియు దళిత సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షుడిగా కాశెట్టి తిరుపతి

**జగిత్యాల,డివిజన్ ఇంచార్జి సెప్టెంబర్ 27:(విజన్ ఆంధ్ర )**



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కాశెట్టి తిరుపతిని బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జగిత్యాల పట్టణ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఇందూరు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బోగ శ్రావణికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ రాష్ట్ర శాఖ అప్పగించే కార్యక్రమాలను బాధ్యతగా నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు సిరిపురం శ్రీలత శ్రీనివాస్, గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొరిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు ఠాగూర్ పవన్ సింగ్, చిట్యాల రాము, రాజేందర్, జున్ను సంతోష్, కొప్పు భాస్కర్, పట్టణ కోశాధికారి మరిపెల్లి సాగర్, బీజేపీ నాయకులు దురశెట్టి రమణయ్య, భోగ నరేష్, గాజుల నారాయణ, పుప్పాల శివ, మహిళా నాయకురాళ్లు సింగం పద్మ, మామిడాల కవిత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు అడ్డాగా ప్రైవేట్ పాఠశాలలు?










**....విద్యాబుద్ధులు నేర్పాల్సిన చోట నిబంధనలకు తిలోదకాలు**

**...నోటీసులతో సరిపెడుతున్న మున్సిపల్ అధికారులు!**

**...మెట్‌పల్లి పట్టణంలో పలు పాఠశాలల నిర్మాణాలపై ఆరోపణలు**

**మెట్‌పల్లి సెప్టెంబర్ 27( విజన్ ఆంధ్ర):**

విద్యార్థులకు క్రమశిక్షణ, నిబంధనలు, బాధ్యత గురించి బోధించాల్సిన ప్రైవేట్ పాఠశాలల్లోనే నిర్మాణ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అనుమతులు లేకుండా భవనాలు, షెడ్లు నిర్మిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయడంతోనే సరిపెడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మెట్‌పల్లి పట్టణంలోని నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్, అరపేటలోని వాగ్దేవి స్కూల్ తదితర విద్యాసంస్థలలో నిర్మాణాలకు సంబంధించి అవసరమైన మున్సిపల్ అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టారా? అనే అంశాలపై స్థానికంగా చర్చ జరుగుతోంది. సంబంధిత అనుమతులు లేకుండానే భవనాలు, షెడ్లు నిర్మించారనే ఆరోపణలు వస్తున్నాయి.

**నోటీసులతోనే చర్యలు ముగుస్తున్నాయా?**

నిర్మాణ నిబంధనల ఉల్లంఘనపై మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే నోటీసులు ఇచ్చిన అనంతరం అక్రమ నిర్మాణాలపై తదుపరి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు కేవలం నోటీసులతోనే వ్యవహారం ముగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగినట్లయితే వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, చర్యలు ఆలస్యం కావడం వెనుక కారణాలేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**విద్యాసంస్థలపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరం...**

పాఠశాలల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉండే నేపథ్యంలో భవన నిర్మాణాలు, షెడ్లు, ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, నిర్మాణ స్థిరత్వం తదితర అంశాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో నిర్మించిన భవనాలు, షెడ్లకు సంబంధించి మంజూరైన ప్లాన్‌లు, నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ ఇతర అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అన్నది మున్సిపల్ అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు ఉన్నట్లు తేలితే, సంబంధిత చట్టాలు మరియు మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అధికారుల సమగ్ర తనిఖీతోనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో'ఉల్లాస్' పరీక్ష: అనంతపల్లి.

**బోయినిపల్లి సెప్టెంబర్ 27 (విజన్ ఆంధ్ర):**

**మహిళల చదువు కుటుంబానికి వెలుగు..సర్పంచ్**



మహిళలు అక్షరాస్యత సాధించడం ద్వారానే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, బోయినిపల్లి మండలం అనంత పల్లి గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య -లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మహిళలకు అక్షర జ్ఞానం అందించే లక్ష్యంతో సి ఏ జంగ లహరి సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి, 'ఉల్లాస్' పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళలు చదవడం, రాయడం నేర్చుకోవడం వల్ల తమ కుటుంబ అవసరాలను స్వయంగా అర్థం చేసుకోవడంతో పాటు పిల్లల చదువులోనూ క్రియాశీలక భాగస్వాములు కాగలరని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి విద్య ఎంతో తోడ్పడుతుందన్నారు. ?ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్, సీఏ జంగలహరి నాయకులు, గ్రామీణ మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేటెడ్ బరిలో ఎమ్మెల్సీ అనుచరుడు ఈదునూరి విజయ్

## ఎన్నో ఏళ్లుగా ఎస్సీ సామాజిక వర్గానికి దక్కని అవకాశం.. ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు అనుచర వర్గంలో ఆశలు సీనియర్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులపై పెరుగుతున్న ఎదురుచూపులు

**పెద్దపల్లిటౌన్ సెప్టెంబర్ 27 ( విజన్ ఆంధ్ర)**

పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయాల్లో నామినేటెడ్ పదవులపై ఆశావహుల ఎదురుచూపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రభుత్వం వివిధ నామినేటెడ్ పదవుల భర్తీపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న చర్చల నేపథ్యంలో పార్టీ కోసం ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు తమకు కూడా అవకాశం దక్కుతుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీకి అంకితభావంతో పనిచేసిన వారికి పదవులు దక్కాలని కార్యకర్తలు కోరుతున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఈదునూరి విజయ్ పేరు నామినేటెడ్ పదవుల ఆశావహుల జాబితాలో వినిపిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావుకు అనుచరుడిగా గుర్తింపు పొందిన విజయ్.. చాలాకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, నాయకత్వానికి అందుబాటులో ఉంటూ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు

### పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు దక్కాలన్న ఆకాంక్ష

పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో నామినేటెడ్ పదవుల భర్తీపై ఆశలు పెట్టుకున్న కార్యకర్తలు.. ఎన్నికల సమయంలో, పార్టీ కార్యక్రమాల్లో, ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. పదవుల కోసం చివరి నిమిషంలో ముందుకు వచ్చే వారికంటే పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన సీనియర్ కార్యకర్తలను గుర్తించాలన్న అభిప్రాయాలు పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి. ఇదే నేపథ్యంలో



ఈదునూరి విజయ్‌కు కూడా ఒకసారి అవకాశం కల్పించాలని ఆయన అనుచరులు కోరుతున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కార్యకర్తగా, పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొంటూ నాయకత్వానికి అండగా నిలిచిన వ్యక్తిగా విజయ్‌కు అవకాశం కల్పిస్తే సామాజికంగా కూడా పార్టీకి ప్రాతినిధ్యం పెరుగుతుందని అనుచరులు అభిప్రాయపడుతున్నారు.

### ఎమ్మెల్సీ వెంట.. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా

ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు పెద్దపల్లి నియోజకవర్గంలో పర్యటించిన సందర్భాల్లో, పార్టీ కార్యక్రమాల్లో విజయ్ ఆయన వెంట ఉంటూ కార్యకర్తలతో సమన్వయం చేసుకున్నారని అనుచర వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో తనవంతు పాత్ర పోషిస్తూ, స్థానిక కార్యకర్తలతో సంబంధాలను కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. పార్టీలో సీనియర్ కార్యకర్తగా తనకు గుర్తింపు రావడంతో పాటు, సామాజిక వర్గం పరంగా కూడా నామినేటెడ్ పదవిలో అవకాశం వస్తుందన్న ఆశతో విజయ్ ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### ఎస్సీ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం ఎప్పుడనే చర్చ

పెద్దపల్లి నియోజకవర్గంలో వివిధ సామాజిక వర్గాలకు రాజకీయంగా ప్రాతినిధ్యం లభిస్తున్నప్పటికీ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పార్టీ కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం దక్కాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది. ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న కార్యకర్తలను గుర్తించి పదవుల్లో అవకాశం కల్పించాలని ఆ వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఈదునూరి విజయ్ పేరు చర్చకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ నాయకత్వం సామాజిక సమీకరణాలు, పార్టీకి చేసిన సేవలు, సీనియారిటీ, కార్యకర్తలతో ఉన్న అనుబంధం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటే తమకు అనుకూలంగా నిర్ణయం వస్తుందన్న ఆశాభావంతో విజయ్ అనుచరులు ఉన్నట్లు సమాచారం.

### ఆశావహుల్లో పెరుగుతున్న పోటీ

నామినేటెడ్ పదవుల భర్తీపై స్పష్టత కోసం పెద్దపల్లి నియోజకవర్గంలోని పలువురు ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఒక్కో పదవికి పలువురు పేర్లు తెరపైకి వస్తుండటంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న ఆసక్తి నెలకొంది. పార్టీ కోసం పనిచేసిన సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఆశావహులు తమకు అవకాశం కల్పించాలని నాయకత్వాన్ని కోరుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ క్రమంలో ఈదునూరి విజయ్‌కు అవకాశం కల్పించాలని ఆయన అనుచరులు ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తే భవిష్యత్తులో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

### నాయకత్వ నిర్ణయంపై ఉత్కంఠ

నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం తీసుకునే నిర్ణయంపైనే ప్రస్తుతం ఆశావహుల దృష్టి కేంద్రీకృతమైంది. పెద్దపల్లి నియోజకవర్గానికి ఎన్ని పదవులు దక్కుతాయి.. వాటిని ఎవరికి కేటాయిస్తారు.. ఏ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇస్తారు.. సీనియర్ కార్యకర్తలకు ఎంత మేరకు అవకాశం లభిస్తుంది అన్న అంశాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు అనుచర వర్గంలో సీనియర్ కార్యకర్తగా కొనసాగుతున్న ఈదునూరి విజయ్‌కు ఈసారి నామినేటెడ్ పదవిలో అవకాశం లభిస్తుందా? ఎస్సీ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే విషయంలో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీ కోసం ఏళ్లుగా పనిచేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలని, సామాజిక సమీకరణాలకు అనుగుణంగా పదవుల కేటాయింపులో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కార్యకర్తలు కోరుతున్నారు. ఈదునూరి విజయ్‌కు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ ప్రస్తుతం పెద్దపల్లి కాంగ్రెస్ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది.

# సి ఎం సహా య నిధి చెక్కులు పంపిణి.....

## గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి....... "పేదల పెన్నిధి సీఎం సహాయనిధి"!



ఈరోజు మాదారం గ్రామంలో మన ప్రియతమ నాయకుడు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైనటువంటి సి ఎం సహా య నిధి చెక్కులు పంపిణి మాదారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేయడం జరిగింది లబ్ధిదారులు సందెల పవన్ కు 60000 వేల రూపాయల చెక్కును అందించిన గ్రామ సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మాదారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల సంతోష్ కుమార్ గౌడ్ పగిడాల రాజశేఖర్ రెడ్డి శ్రీరామ్ ఆంజనేయులు సందెల స్వామి తదితరులు పాల్గొన్నారు

# జ్ఞాపకాలు పంచుకున్న నేతాజీ పాఠశాల పూర్వ విద్యార్థులు..



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నేతాజీ పాఠశాలలో 1999 – 2000 సంవత్సరంలో పదో తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనని ఆదివారం స్థానిక తిరుమల గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థులంతా ఒకచోట కలుసుకొని జ్ఞాపకాలను పంచుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ పొద్దంతా ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో ఉన్నతంగా తీర్చి దిద్దిన ఆనాటి గురువులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు బెల్లంకొండ అంజయ్య, నరసింహారావు, జానీ భానులతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



స్వాతంత్ర్య ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన, వెనుకబడిన వర్గాల రాజ్యాధికారం కోసం జీవితాంతం కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను తిరుమలగిరి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు తుమ్మ చంద్రమౌళి, వంగరి బ్రహ్మం, కొత్తగట్టు మల్లయ్య, తన్నీరు రామ్ ప్రభు, చింతకింది మురళి, చింతకింది సోమనారాయణ, పులిమామిడి సోమన్న, ఏలే అంజయ్య, ఏలే మల్లయ్యతో పాటు బీసీ, పద్మశాలి, సామాజిక, కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగిరి మండల పద్మశాలి సంఘము అధ్యక్షులు బండారి సదానందం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

**రామగిరి సెప్టెంబర్ 27( విజన్ ఆంధ్ర )**

తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, నిస్వార్థ ప్రజాసేవకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని రామగిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సమాజం కోసం ఆయన చేసిన పోరాటం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి, చేనేత రంగం అభివృద్ధికి అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. బాపూజీ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కేవలం జయంతి, వర్ధంతి



కార్యక్రమాలకే పరిమితం చేయకుండా ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు యెల్ల రాంమూర్తి పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య మరియు పద్మశాలి సంఘం చిలువేరు స్వామి ,రామగిరి మండల ల్యాబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుంట చక్రవర్తి, పన్నూర్ వార్డుమెంబర్లు ప్రదీప్ మరియు వైష్ణవి , షాపింగ్ కాంప్లెక్స్ మెంబర్స్ కుమారస్వామి, రమణ,శ్రీధర్,కుమార్,భారత్, శంకర్, రాధాకృష్ణ, రఘుపతి, సారయ్య మరియు యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.